## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.30.04.2018.**

## 29వ జాతియ రహదారి భద్రతా వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో బైక్‌ర్యాలీ ప్రారంభించిన జాయింట్ పోలీస్ కమీషనర్

గత వారం రోజులు పాటు అనగా ది.23.04.18 నుండి ది.30.04.18 వరకు 29వ జాతియ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా పోలీస్ మరియు రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో వివిద ప్రాంతాలలో రహదారి భద్రతా వారోత్సవాలను జరపబడుచున్నాయి.

సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణ అదే విధంగా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై ప్రజలకు, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలు, మరియు పాఠశాలల విద్యార్ధినీ విద్యార్ధులకు, ఆటో, లారీ మరియు ఆర్.టి.సి. డ్రైవర్‌లకు అవగాహన కల్పించడం జరిగింది.

ఈ రోజు అనగి ది.30.04.2018వ తేది బందర్‌రోడ్డులోని ఆర్.టి.ఏ. కూడలి వద్ద ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విజయవాడ జాయింట్ పోలీస్ మీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐ.పి.ఎస్ గారు, డీ.టి.సి. శ్రీ మీరా ప్రసాద్ గారు విచ్చేసి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధలు పాటించకపోడం వలన మరియు మానవతప్పిదాల వలన రహదారి ప్రమాదాలు సంభవిస్తున్నాయన్న విషయం ప్రజలు గ్రహించి తమకు తాము అవగాహన, అలోచనతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డుపై వెళ్ళే క్రమంలో అప్రమత్తంగా వ్యవహరిస్తే తప్పకుండా ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పడతాయి. రోడ్డుపై ప్రయాణించే సమయంలో ప్రమాదం జరగదనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు పాటించి ప్రమాదాలను అరికట్టాలి. ప్రమాదాలు జరిగిన అనంతరం బాధ పడేకంటె, ముందుగానే సురక్షిత డ్రైవింగ్ మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని. 2016 సం॥లో 839 రోడ్డు ప్రమాధంలో చనిపోగా, 2017 సం॥లో 735 మంది రోడ్డు ప్రమాధంలో చనిపోవడం జరిగిందని. ఈ క్రమంలో 2016-17తో పోల్చుకుంటే 104 మందిని రక్షించగలిగామని, వివిధ రకాల రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవడం వరల రోడ్డు ప్రమాధాలను కొంత వరకు తగ్గించ కలిగామని చెప్పారు. ఈ సందర్భంగా, కృష్ణాజిల్లా మరియు విజయవాడ పోలీసు మరియు రవాణా శాఖలు, ఎంతో కృషి చేసి 2016 కంటే 2017లో 12 శాతం రహదారి ప్రమాదాలను నివారించడం ద్వారా రాష్ట్రంలోనే రోడ్డు ప్రవాదాలను నివారించిన జిల్లాలలో మన జిల్లా 3వ స్థానంలో నిలిచినందుకుగాను గౌరవ నీయులు శ్రీ ముఖ్యమంత్రి చేతుల మీదుగా "రోడ్డు సేఫ్టీ ఛాంపియన్ ఆఫ్ ది ఇయర్" అవార్డును ప్రదానం చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా జాయింట్ పోలీస్ కమీషనర్ గారు, డీ.టి.పి గారు బైక్ ర్యాలీని ప్రారంభించగా ఈ ర్యాలీలో, రోడ్‌సేఫ్టీ వాహనాలు, 108 వాహనాలు, అంబులెన్స్ వాహనాలు, ట్రాఫిక్ సిబ్బంది, ఫైర్ వాహనాలు మరియు ఆర్.టి.ఏ సిబ్బంది పాల్గొన్నారు. ఈ ర్యాలీ ఆర్.టి.ఏ. కూడలి వద్ద నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ బందర్‌రోడ్డు మీదుగా బెంజ్ సర్కిల్ నుండి తిరిగి ఆర్.టి.ఏ. కూడలి వరకు కొనసాగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ జాయిట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్ గారు, డీ.టి.సి. శ్రీ మీరా ప్రసాద్ గారు, ట్రాఫిక్ డి.సి.పి. శ్రీ టి.రామప్రసాదరావు గారు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి శ్రీ టి.వి.నాగరాజు గారు, ట్రాఫిక్ ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది మరియు ఆర్.టి.ఏ. శాఖ వారు పాల్గొన్నారు.

-- xx --